ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
తిరుపతి నెల్లూరు
సోమవారం 20 నవంబర్ 2023 పేజీలు : 6





## డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఉన్న తప్పులను సరి చేయాలి

- గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్

2





రహదారులు వేయలేని అసమర్థ సీఎం జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్రంలో అభివృద్ధిని విస్మరించినఅసమర్థ సీఎం జగన్ మోహన్ రెడ్డి నుసాగనంపేందుకు సమయం దగ్గర పడిందని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. అసమర్థు డైన పాలకునికి రాష్ట్రం అప్పగిస్తే ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలంతా గమని స్తున్నారన్నారు. ఏ మూలకు వెళ్లినా గుంతల రోడ్లే దర్శనమిస్తున్నాయని ఆరో పించారు. సైకో ప్రభుత్వాన్ని పారదోలి చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయక త్వంలో ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది అంటూ రోడ్డులో నిరసన చేపట్టారు. ఈ రోడ్డులో గర్భిణీల అవస్థలు, ప్రమాదాలను వివరించారు.



# ఇవేం.. దారులు..?

- రహదారులు వేయలేని అసమర్థ సీఎం జగన్
- గోతుల దారులపై దాదులపై ఉమ్మడి పోరు
- అధ్వాన రహదారులపై టీడీపీ-జనసేన ఆందోళన
- 'గుంతల ఆంధ్రప్రదేశ్ కు,దారేది..రోడ్లెక్కిన టీడీపీ, జనసేన
- గూడూరు లో'గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేదీ' నిరసన
- జెండాలు పట్టి నినదించిన మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్
- గూడూరు గోతులు పూడ్చిన మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్
- టీడీపీ, జనసేన నిర్వహించిన గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేదీకిఅనూహ్య స్పందన
- రోడ్డుపై గుంతలతో పడుతున్న ఇబ్బందులను ప్రజలకు వివరించిన పాశం

**రాష్ట్రమంతటా దారుణంగా రోడ్లు!**





# చల్లగా ఉండు బిడ్డ

- మాజీ మంత్రి నారాయణ ని ఆశీర్వదించిన వృద్ధురాలు
- నారాయణ సార్.ఈ సారి మోసపోం..
- 2024లో ఖచ్చితంగా టీడీపీని.
- మిమ్మల్ని గెలిపించుకొని తీరుతాం
- నారాయణకి హామీ ఇస్తోన్న ప్రజలు
- నారాయణకి పూల వర్షంతో.అపూర్వ స్వాగతం పలికిన స్థానికులు
- 50వ డివిజన్‌లో బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ

7

ప్రజాప్రశ్న సోమవారం 20 నవంబర్ 2023



## డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఉన్న తప్పులను సరి చేయాలి

- డోర్ టు డోర్ సర్వే చేయాలి -అధికారుల నిర్లక్ష్యం వ్యవహరిస్తే సహించను
- సబ్ కలెక్టర్ కార్యాలయంలో తాసిల్దారులు బూతు లెవెల్ ఆఫీసర్ తో డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ పై సమీక్ష సమావేశం

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆర్డీవో కిరణ్ కుమార్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు అంద జేశారు .ఈ సమావేశంలో తాసిల్దారులు బూతు లెవెల్ ఆఫీసులతో ఓటర్ లిస్టుపై సమీక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ రూ పొందించిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఉన్న తప్పులను సరి చేసేందుకు డోర్ టు డోర్ సర్వే నిర్వహిస్తున్నామని ఫామ్ నెంబర్ 6 మరియు 7 వినియో గంపై క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు మరియు సిబ్బందికి సూచించడం జరిగిందని తెలిపారు . డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో సవరణలు వీలైనంత త్వరగా పారదర్శకంగా పూర్తి చేయాలని తెలియజేశారు.

## వెంకటగిరి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మకు పూజలు

**వెంకటగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వెంకటగిరి గ్రామశక్తి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లికి ఆదివారం ఉదయం పూజలు నిర్వహించి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ సతీమణి దివ్య యాదవ్ అనంతరం వెంకటగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో బాగుండాలని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందాలని ముఖ్యమంత్రి గాచంద్రబాబునాయుడు రావాలని అమ్మవారిని కోరుకున్నారు.





# ఇవేం దారులు బాబోయ్ : మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలో రహదారులపై ప్రయాణించా లంటే వాహన దారులతో పాటు ప్రయాణికులు ప్రాణాలు అరచేతి లో పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితిలో ఉన్నా యని రహదారులు వేయలేని ఈ అసమర్థ ప్రభుత్వం పాలననురానున్న ఎన్నికల్లో తరిమికొట్టాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.తెలుగుదేశం, జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా చేపట్టిన 'గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది.' నిరసన కార్యక్రమం లో బాగంగా గూడూరు లో గుంతలు పడిన రహదారుల్లో ప్రజలు ఎన్ని కష్టాలు పడుతున్నారో తెలియజెప్పేందుకు ఈ ఆందోళన కార్యక్రమం చేపట్టినట్టు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రకటించారు.తెలుగుదేశం - జనసేన ఉమ్మడి సారథ్యంలో.గుంతల ఆంధ్రప్రదేశ్ కి దారేది అనే కార్యక్రమంలో భాగంగా.గూడూరు టౌన్ నుండి వెంకటగిరి వెళ్లే మినీ బైపాస్ రోడ్డు వరకు గుంతలలో నాయకులు మరియు కార్యకర్తలతో కలసి బైటాయించి మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ నిరసన కార్యక్రమం. చేపట్టారు.మీడియాతో మాట్లాడుతూ.ఈ ప్రభుత్వం కళ్ళ బొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు పైన అవుతుంది.వచ్చినప్పటి నుండి కూల్చడం తప్ప నిర్మించడం,బాగుచేయడం తెలియదు ఈ ప్రభుత్వానికి.రాష్ట్రంలో రోడ్ల లో గుంతలు గా లేవని గుంతలలో రోడ్లు ఉన్నాయని అన్నారు.ఈ రహదారి టౌన్ మీదుగా వెంకటగిరి కి వెళ్లే దారి, ఈ రహదారిపై హెవీ లోడ్ ఉన్న లారీలు వెళుతూ గుంతలు గుంతలు గా చేసున్నాయి.ఆ హెవీ లోడ్ లు కూడా ఈ ప్రభుత్వ నాయకులు తరలిస్తున్న గ్రావెల్, సిలికా, క్వార్జ్ రవణా చేస్తున్న లారీలే..నియోజకవర్గంలో ఎక్కడ సిలికా, క్వార్జ్ ఉందో పర్మిషన్ లు తెచ్చుకోడానికి మన నాయకులు వెలుతారు కానీ,నిత్యం ప్రజలు తిరిగే రోడ్ల కోసం ఒకసారైనా ప్రభుత్వం నుండి అనుమతులు తెచ్చి రోడ్లు వేసారా అని ప్రశ్నిస్తున్నాం?రోడ్లు వేస్తున్నారు .ఎక్కడ గతంలో మా నాయకుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మేము వేసిన రోడ్ల పై మరల రోడ్లు వేసి మేము వేసాం అని చెప్పుకునే పరిస్థితిలో ఉన్నారు ఇక్కడ నాయకులు. తేదేపా ప్రభుత్వంలో నేను ఛైర్మెన్ గా, శాసన సభ్యుడిగా ఉన్నపుడు వేసిన రోడ్లను అడ్డు ఏడుపు లేకుండా గ్యాస్ పైప్ లైన్ కోసం అని



పగలగొట్టి పైప్ లైన్ వేసి వాటిని పేరుకి అలా మట్టి తోసి కప్పేడుతున్నారు.ఈ రోజు మేము జనసేన కలసి నియోజకవర్గంలో అద్వానంగా ఉన్న రోడ్ల పై మేమందరం కలసి పోరాడుతున్నాం అని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల పరిస్థితి ఇలాగే ఉందని, ప్రజలకి ఎవరు అభివృద్ధి చేస్తారు ఎవరు దోచుకుంటారో అర్థం అవుతుందని, రాబోయే రోజుల్లో ప్రజలే వైసీపీకి బుద్ధి చెప్పి, తేదేపా- జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడి రాష్ట్రంలో సుపరిపాలనకు స్వాగతం పలికెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,పట్టణ పార్టీ అద్యక్షులు పులిమి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య,పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అద్యక్షులు ఇస్రాయెల్ కుమార్,నియోజకవర్గ మైనారిటీ అద్యక్షులు ఎండీ అబ్దుల్ రహీం, ఆరికట్ల మస్తాన్ నాయుడు,వాటంబేటీ శివ కుమార్,మహిళలు గుండాల లీలావతి,మట్టం శ్రావని రెడ్డి,గుండాల శ్రీదేవి,కీర్తిపాటి సుధ,యువత నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో మరియు జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ తీగల చంద్ర శేఖర్, తేదేపా- జనసేన సమన్వయ పిఓసి.మోహన్,పట్టణ పార్టీ అద్యక్షులు ఇంద్రవర్ధన్ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చల్లగా ఉండు బిడ్డ



**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరంలోని 50వ డివిజన్ లో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు.నారాయణకి పూల వర్షం కురిపిస్తూ.జై తెలుగుదేశం...జై నారాయణ అంటూ నినాదాలు హోరెత్తిస్తూ.అపూర్వ స్వాగతం పలికారు.





ఈ సందర్భంగా నారాయణ డివిజన్ నాయకులతో కలిసి...ఇంటింటికి వెళ్లి... బాబు షూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ మేనిఫెస్టో కర పత్రాలను అందచేస్తూ.వైసీపీ అరాచకాలను.వైఫల్యాలను తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఏ ఇంటికి వెళ్లినా... వైసీపీకి ఒక్కసారి ఓటు వేసి మోసం మోసపోయా మని.ఈ సారి అలాంటి పొరపాటు చేయమని. ఖచ్చితంగా 2024లో టీడీపీని, మిమ్మల్ని అత్యధికంగా మెజారిటీతో గెలిపించుకుని తీరుతామని ప్రజలు చెబుతుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత మా ప్రభుత్వంలోనే.నిరుపేదల కోసం.సిటీ నియోజకవర్గంలో 40వేల టిడ్కో గృహాలను మంజూరు చేయించానన్నారు. ఇల్లు మంజూరు చేసే.చివరి నిమిషంలో.ఎలక్షన్ కోడ్ రావడంతో.వాటిని లబ్ధిదారులకి అందించలేక పో యామని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ.వైసీపీ అధికారంలోకి వచ్చి.ఐదేళ్లు కావస్తున్నా.ఇప్పటికీ పేదలకి ఇల్లు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. నేను పూరి గుడిసె నుండి వచ్చిన వ్యక్తిని.. కాబట్టి...ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలుసని చెప్పారు. అందు కోసమే...ప్రతీ పేదవాడికి సొంతిల్లు ఉండాలన్న లక్ష్యంతోనే.పని చేశానని గుర్తు చేశారు. నియోజవర్గ వ్యాప్తంగా చక్కటి పార్కులు కట్టించానని...ప్రతి పేద చిన్నారులు ఆడుకునే విధంగా వెసులుబాటు కల్పించానని తెలిపారు. ప్రజలు నిర్ణయం తీసుకునేశారని.. .ఈ సారి ప్రభుత్వం టిడిపి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాజనాయుడు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ, 50వ డివిజన్ అధ్యక్షుడు కపిర శ్రీనివాసులు,నగర మహిళ అధ్యక్షురాలు కపిర రేవతి,లాజర్, రంగనాథం, ముజీబ్, హఫీజ్, అనిల్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న సోమవారం 20 నవంబర్ 2023

# అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : పులివర్తి నాని





- దీర్ఘకాలిక సమస్యలకు చంద్రబాబు నాయుడుతోనే పరిష్కారం
- ఎన్నికలకు ముందు మీరు ఇచ్చిన హామీలకు పరిష్కారం ఎక్కడ ఎమ్మెల్యే.
- ఎక్కడ సమస్యలు అక్కడే గప్ చుప్..
- కోట్ల రూపాయలు ఎక్కడ.ఎప్పుడుఎవరికిఎలాదేనికి ఖర్చు చేశారు ఎమ్మెల్యే
- చంద్రగిరి నియోజకవర్గంపై మీకున్న ప్రేమ, నిబద్దత ఇంతేనా.
- అధికారులను కమీషన్ల ఏజెంట్లుగా మార్చారు.
- టిడిపి ప్రభుత్వంలో సమస్యలకు వెంటనే పరిష్కారం జరిగేవి.
- తిరుమల నగర్ పంచాయతీ రామచంద్ర నగర్ లో"పులివర్తి నాని"

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** అభివృద్ధి చంద్రబాబు నాయుడు తోనే సా ధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. తిరుపతి రూరల్ మండలం, తిరుమల నగర్ పంచాయితీ రామచంద్ర నగర్ నందు మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నానిబాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీలి కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులి వర్తి నాని పర్యటించారు. ముందుగా టిడిపి, జనసేన, కార్యకర్తలు, మహిళలు పులివర్తి నానికి పూలు చల్లుతూ తపాకాయలు కాలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. తిరుపతి రూరల్ మండలం, తిరుమల నగర్ పంచాయితీ రామచం ద్ర నగర్ పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ఇంటి పట్టాల పై వైసీపీ ప్రభుత్వం ఆంక్షలు పెట్టీ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మంచి నీటి ట్యాంకు కొరకు, ఇంటి పట్టాల కొరకు, రామచంద్ర నగర్ లో ఉన్న చెరు వుకు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల ప్రమాదాలకు అవకాశాలు ఎక్కువగా ఉ న్నాయి. తేలికపాటి చిన్ని సమస్యలను కూడా నియోజకవర్గంలో స్పందన కరువు. పై సమస్యలపై అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# నెల్లూరు రూరల్‌లో కొనసాగుతున్న చేరికలు



## వరుసగా మరో 10 రోజులపాటు నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీలో చేరికలు

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్ కు చెందిన రోహిత్ కుమార్ వారి మిత్రబృందం 300 మంది యువకులు ఆదివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వందలాదిమంది యువకులు నాకు అండగా ఉండేందుకు తెలుదేశం పార్టీలో చేరిన రోహిత్ కుమార్ ను వారి మిత్రబృందాన్ని పేరు పేరున పార్టీలోకి స్వాగతిస్తున్నా. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. నిరంతరం ప్రజల్లో ఉండండి. ప్రజల గుండెచప్పుళ్ళకు అనుగుణంగా పనిచేయండి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయండి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉండండి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి, క్లస్టర్ ఇంఛార్జి నెల్లూరు మురళి, టీడీపీ నాయకులు నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, లీలా మోహన్ రెడ్డి, కాయల మధు, అబీదా సుల్తానా, మల్లి, వినయ్ కుమార్, చంద్ర శేఖర్, సల్మాన్ బాషా, పరమేష్ రెడ్డి, పృద్వి రెడ్డి, హర్ష, జయశంకర్ చౌదరి, సుమన్ తేజ తదితరులు పాల్గొన్నారు.





## నూతన గృహప్రవేశానికి హాజరైన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి రూరల్ మండలం పెరుమాలపల్లి పంచాయితీ కొప్రాలపల్లి గ్రామానికి చెందిన జ్యోతీశ్వర్ రెడ్డి & ఉమ నూతన గృహప్రవేశానికి హాజరైన టీడీపీ చిత్తూరు పార్లమెంటరీ అద్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గూడూరులోని ప్రభుత్వ స్టేడియంలో భారీ స్క్రీన్ ఏర్పాటు





**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు లోని అల్లూరు ఆదిశేషరెడ్డి గ్రౌండ్ నందు జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ స్క్రీన్ ఏర్పాటు చేయడం జరిగింది గూడూరు పట్టణ ప్రజలు కీడారుకారులు కీడాభిమానులు వచ్చి ఆనంద కోలాహలాల మధ్య మ్యాచ్ చూడడం జరుగుతుంది జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మేము అప్పటికప్పుడు స్క్రీన్ ఏర్పాటు చేయాలి అనుకున్నాము మాకు అనుమతి దొరుకుతుందో లేదో అని అనుకున్నాము మన శాసనసభ్యులు వరప్రసాదరావు ఆర్డీఓ కిరణ్ కుమార్ కి తెలియజేయగానే వారు అనుమతి ఇచ్చారు వారికి మా గూడూరు క్రీడాకారుల క్రీడాభిమానుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలియజేశారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి నారాయణ



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరంలోని సంతపేటలోని సోమిశెట్టి కళ్యాణమండపంలో వెంకటేశ్వర్లు – భాగ్యరేఖ నూతన వధూవరులను మాజీ మంత్రివర్యులు పొంగూరు నారాయణ ఆశీర్వదించారు అదేవిధంగా నవాబుపేటలోని ఓ కళ్యాణ మండపంలో జరిగిన ఓ వివాహ వేడుకలో. నూతన వధువరులైన వెంకట సుమశ్రీ, శ్రీ చరణ్ లను ఆయన ఆశీర్వదించారు. మీ దాంపత్య జీవితం. నిండు నూరేళ్ళు. హ్యాపీగా సాగాలని నారాయణ ఆకాంక్షించారు. అనంతరం మాజీ మంత్రి నారాయణతో దంపతులు ఫోటో దిగారు.

ప్రజాప్రశ్న
సోమవారం 20 నవంబర్ 2023







## అంతరిక్ష పరిశోధన పై మోహన బాబు విశ్వవిద్యాలయంలో అవగాహన సదస్సు

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఎ.రంగంపేట వద్దగల మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో సాటిలైట్ ఉపకరణాలు మరియు అంతరిక్ష పరిశోధన అంశాలపై రెండు రోజులు ఇస్రో శాస్త్రవేత్తలతో అవగాహన సదస్సును డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ ఈశ్వర్ మరియు అధ్యాపకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి తిరువనంతపురంలోని ఐఏఎస్టీ ఐఐఎస్ టి నుంచి ప్రొఫెసర్ ప్రియదర్శనం ప్రొఫెసర్ హర్షసింహ అదేవిధంగా గాదంకి ఎన్ ఎ ఆర్ ఎల్ నుంచి డాక్టర్ వెంకటరత్నం మరియు డాక్టర్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. రెండు రోజుల సమావేశంలో అంతరిక్ష పరిశోధనలలో విద్యార్థులు మరియు అధ్యాపకులు యొక్క ప్రాముఖ్యత వివరిస్తూ విశ్వవిద్యాలయం నుంచి సాటిలైట్ ఉపకరణాలను ఎలా తయారు చేయవచ్చు అనే విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ సమావేశంలో యంబియు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నాగరాజు రామారావు మరియు రిజిస్ట్రార్ ఆచార్య సారధి అధ్యాపకులను విద్యార్థులను ఉద్దేశించి ఉద్దేశించి ప్రసంగించారు. డీన్ రీసెర్చ్ డాక్టర్ ఈశ్వర్ మాట్లాడుతూ యంబియు యూనివర్సిటీ ఇస్రో శాస్త్రవేతలతో కలిసి పనిచేసే అంశాలను విధి విధానాలను రుపకల్పన చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా అంతరిక్ష రంగంలో విద్యార్థులకు మరియు అధ్యాపకులకు గల అంశాలను వివరించారు.

# సీఎం పర్యటన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ వెంకటరమణారెడ్డి









- **ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను ఏఎస్-ఎల్ లో భాగంగా ఎస్పీ తో కలిసి పరిశీలించి సమీక్షించిన కలెక్టర్**
- **ముఖ్యమంత్రి సూళ్లూరుపేట నియోజక వర్గ పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్**
- **ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతకు కట్టుదిట్టంగా చర్యలు: ఎస్పీ**

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల నవంబర్ 21వ తేదీన తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట నియోజక వర్గంలోని తడ మండలం మాంబట్టు అపాచీ పరిశ్రమ సమీపంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం 2023 సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్నారని పర్యటనలో చిన్నపాటి లోపలకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అధికారులకు సూచించారు. ఏ ఎస్ ఎల్ లో( ముందస్తు భద్రత లైజన్) భాగంగా ఆదివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ కె . వెంకట రమణారెడ్డి, జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి తో కలిసి సమీక్షించిన అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన తేది.21.11.2023న ఉ.9.45గం. కు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి 10.20 గం. లకు మాంబట్టు సెజ్ హెలిపాడ్ చేరుకుంటారని, అనంతరం 10.45 గం. కు బహిరంగ సభ ప్రాంగణం చేరుకొని ఫోటో ఎక్జిబిషన్ సందర్శన, మత్స్య శాఖ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ఆవిష్కరణ అనంతరం ప్రజలనుద్దేశించి గౌ.సిఎం ప్రసంగించి మ. 12.40 గంటలకు హెలిపాడ్ వద్ద ప్రజాప్రతినిధులతో, స్థానికులతో మాట్లాడి మ.01.45 గం. హెలిపాడ్ నుండి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని మ.2.15 గం.కు గన్నవరం తిరుగుప్రయాణం కానున్నారని తెలిపారు. అనంతరం ఏఎస్ఎల్ లో భాగంగా తడ మండలం మాంబట్టు సెజ్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, బహిరంగ సభ ప్రాంగణాన్ని సిఎం కార్యక్రమ ఏర్పాట్లపై స్థానిక సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్, జెసి డికే బాలాజీ, ఎస్పీ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సిఎం పర్యటనకు ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని అధికారులు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. సభావేదిక వద్ద ఫోటో ఎక్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు, సభా ప్రాంగణంలో సీటింగ్ ఏర్పాటు, త్రాగు నీటి వసతి, ప్రజలు కూర్చునే ఎంక్లోజర్ లు వాటి మేనేజ్మెంట్, వాటికి స్టికరింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు, ఎల్ఈడి బ్యాక్ డ్రాప్, నిరంతర విద్యుత్ సరఫరా, స్టాండ్ బై జనరేటర్ ఏర్పాటు, మోబిలైజేషన్, శానిటేషన్, మెడికల్ క్యాంపు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఇంటర్నెట్ సౌకర్యం, సీసిటివి కెమెరాల ఏర్పాటు, పర్యవేక్షణ, అంబులెన్స్, 108, అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపన శిలాఫలకాల ఏర్పాటు తదితరాల ఏర్పాటు పై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపుతూ, పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకాళహస్తి రవిశంకర్ రెడ్డి, ఆర్డీఓ సూళ్లూరుపేట చంద్రముని, ఆర్డీఓ గూడూరు కిరణ్ కుమార్, ఏఎస్పీ లు కులశేఖర్, విమల కుమారి, వెంకట్రావు, డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి సుధాకర్ రెడ్డి, నెల్లూరు ఎస్ఈ ఏపీఎస్పీడీసీఎల్ విజయన్, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న సోమవారం 20 నవంబర్ 2023

# వివాహ వేడుకల్లో పాల్గొన్న తేదేపా సీనియర్ నాయకులు డా॥ మస్తాన్ యాదవ్ దంపతులు





**వెంకటగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వివాహ వేడుకల్లో వెంకటగిరి తేదేపా సీనియర్ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ వారి కుటుంబ సమేతంగా వెంకటగిరి టౌన్ లో పలు వివాహాలో పాల్గొన్న డాక్టర్ మస్తాన్ యాదవ్, కు టుంబ సమేతంగా పాల్గొన్నారు. వెంకటగిరి మండలం,కందనాలుపాడు గ్రా మ వాస్తువులు శ్రీ మతి కాసారం రాజమ్మ , కాసారం మునిరత్నారెడ్డి కుమా రుడు శ్రీ ముని కుమార్ రెడ్డి %ఽ% శ్రీ నిర్మల వెంకటగిరి టీటీడీ కళ్యాణ మండపంలో వారి వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్ట ర్ మస్తాన్ యాదవ్ వారు సతీమణి దివ్య యాదవ్ ,వెంకటగిరి టౌన్, బంగా రు పేట వాస్తువులు మతి సుబ్బరత్నమ్మ %ఽ% శ్రీ కృష్ణయ్య కుమారుడు గణేష్ %ఽ% శ్రీ ఇందు ముద్దంపల్లి లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు వారి వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీ ర్వదించిన వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు పాల్గొన్నారు.



# భరతనాట్యం వరల్డ్ రికార్డు ప్రశంసపత్రాలు బహుకరణ










## 40 మంది చిన్నారులు భరతనాట్యం ప్రతిభ కనబరచి మెడల్స్, ప్రశంసపత్రాలు అందజేత

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీ సాయి నృత్య బృంద అకాడమీ, గూడూరు, ఐసిఎండిఏ సంస్థ ఆధ్వర్యంలో సంగీత నృత్య మహా మహోత్సవం", "అరిగిరి నందిని స్తోత్రం.10 వరల్డ్ రికార్డ్స్ మెగా ఈవెంట్గత సంవత్సరం డిసెంబర్ 09 న నిర్వహించారు .సంస్థ తరపున 40 మంది చిన్నారులు భరతనాట్యం నందు ప్రతిభ కనబరచి మెడల్స్, ప్రశంసపత్రాలను అందుకున్నారు.శ్రీ చైతన్య స్కూల్ ఆడిటోరియం లో ఆదివారం నిర్వహించిన మెడల్స్, ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమానికి వ్యవస్థాపకులు, అధ్యక్షులు శ్రీ పెద్ది శెట్టి శ్రీనివాసులు, ముఖ్య అతిథిగా శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ, చైర్మన్ శ్రీమతి సిద్ధారెడ్డి ఇంద్రసేనమ్మ, సాయి సత్సంగ నిలయం పెద్దలు శ్రీ కోటా సునీల్, గూడూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కోడూరు కల్పలత, గూడూరు ప్రముఖ యోగా గురువు శ్రీ కట్టా మురళీకృష్ణ, విజేతలైన చిన్నారులకు మెడల్స్, సర్టిఫికెట్స్ పంపిణి చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీమతి సిద్ధారెడ్డి ఇంద్రసేనమ్మ మాట్లాడుతూ 1999వ సంవత్సరము నుండి ఇప్పటివరకు వందల కొద్ది చిన్నారులకు భరతనాట్యంలో తర్ఫీదు ఇస్తున్న నాట్య గురువు శ్రీమతి పెద్ది శెట్టి శైలజ కుమారి ని అభినందించారు. కోట సునీల్ మాట్లాడుతూ శ్రీ సాయి నృత్య బృంద అకాడమీ, గూడూరులో భరతనాట్యం నందు ఐకాన్ గా నిలిచిందన్నారు. ఇటువంటి సంస్థ ఇంకొక్కటి రాదు అని, 50001రూపాయల విరాళం ను ప్రకటించారు.కోడూరు కల్పలత మాట్లాడుతు భరతనాట్యం సర్టిఫికెట్స్ కు చదువులలో, ఉద్యోగాలలో ప్రాముఖ్యత కల్పించాలన్నారు. కార్యక్రమంలో శ్రీసాయి నృత్య బృంద




అకాడమీ వ్యవస్థాపకులు పెద్ది శెట్టి శ్రీనివాసులు,భరతనాట్య గురువు శ్రీమతి పెద్ది శెట్టి శైలజ కుమారి, కోఆర్డినేటర్ కరీముల్లా ఖాన్, నజ్మా, ప్రజేంద్రారెడ్డి, బాబర్, మహీధర్ తదితరులు పాల్గొన్నారు.